'ఓపెన్' టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 25: తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఖమ్మం నగరంలో టెన్త్, ఇంటర్‌కు కలిపి చెరో ఐదు కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకటో సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో సెషన్ చొప్పున పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఓపెన్ టెన్త్‌కు 727 మందికి గాను మొదటి రోజు గురువారం 620 మంది హాజరయ్యారు. 107 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ పరీక్షలకు 869 మంది విద్యార్థులకుగాను 760 మంది విద్యార్థులు హాజరయ్యారు. 109 మంది గైర్హాజరయ్యారు. ఈ వివరాలను ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా మద్దినేని పాపారావు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలను డీఈవో సోమశేఖరశర్మ, డీఐఈవో రవిబాబు, ఏసీ దానా, ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద సభ్యులు పరిశీలించారు. కాగా, ఈ పరీక్షల కోసం నల్గొండ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే.నరసింహా జిల్లా అబ్జర్వర్‌గా నియమితులయ్యారు.

సామాజిక సేవలో సలీమ్‌కు డాక్టరేట్

డాక్టరేట్ అందుకుంటున్న షేక్ సలీమ్

ఖమ్మం, ఏప్రిల్ 25: ఖమ్మం శ్రీనివాస్‌నగర్‌కు చెందిన షేక్ సలీమ్‌కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ లభించింది. హైదరాబాద్‌లోని ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వేదికపై యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎం.జిన్ను రామశర్మ నుంచి బుధవారం ఆయన డాక్టరేట్ అందుకున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆపన్నహస్తం అందించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ శిబిరాలు నిర్వహించడం, గ్రామీణ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్లు అందించడం, గ్రామీణ విద్యార్థులకు ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అందజేయడం, ఆపదలో ఉన్న వర్గాలకు భరోసా ఇచ్చి ఆర్థిక సాయం చేయడం తదితర సేవా కార్యక్రమాలకు గాను సలీమ్‌కు డాక్టరేట్ లభించింది. సలీం తల్లిదండ్రులు సైదాబీ, సైదులు పూల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సలీమ్.. సామాజిక సేవల్లోనూ స్వచ్ఛందంగా భాగస్వాములవుతున్నారు.

రాజసాయి మందిరంలో అన్నదానం

అన్నం వడ్డిస్తున్న సభ్యులు

పెనుబల్లి, ఏప్రిల్ 25: మండలంలోని వీ.ఎం.బంజరలో ఉన్న రాజసాయిమందిరంలో గురువారం దాతల సహాయంతో అనాథలు, వృద్ధులు, వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జన్నారెడ్డి విజయ, భీమిరెడ్డి శ్యామల, శ్రీనివాసరావు, నర్సింహారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ అనసూర్య** W/o: **నరసింహ**, **వయస్సు** : 47సం॥లు, **వృత్తి: గృహిణి, నివాసం:** పంగిడి గ్రామం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అదికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండల పరిధిలోని ఈర్లపూడి రెవిన్యూ గ్రామ పరిధిలోని పంగిడి గ్రామపంచాయితీ పరిధిలోని పంగిడి గ్రామ కంఠం నందు గల అసెస్మెంట్ నెం.83 H.No.1-99, **డాక్యుమెంట్ నెం. 983/2024,** విస్తీర్ణము : 234.80 చ॥గ॥= 196.32 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న RCC Roof House నిర్మాణము వైశాల్యం 309.36 చ॥అ॥ GI Sheet Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 302.76 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా గల ఈ దాన స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ఆర్ అండ్ బి రోడ్డు, **పడమర** : బి.భారతి గారి ఇల్లు, **ఉత్తరం** : బి.శంకర్ గారి ఇల్లు, **దక్షిణము** : బి.బాస్కర్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ వినోద** W/o: **సైదులు**,**వయస్సు** : 31సం॥లు, **వృత్తి: గృహిణి, నివాసం:** 5-16, చింతలతండ గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అదికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెరువు రెవిన్యూ గ్రామ చింతలతండ గ్రామము , కేశవాపురం గ్రామపంచాయితీ పరిధిలోని చింతలతండ గ్రామము నందు గల RCC Roof & AC Sheet Roof గృహము, భాళీ స్థల యుక్తముగా గల గ్రామపంచాయితీ H.No. 4-50, (Assessment No. 912) నకు చెందిన భాళీ స్థల విస్తీర్ణము : 249-58 చ॥గ॥ =208-68 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 5141/2001,** నిర్మాణవైశాల్యం RCC Roof house 414-77 Sq.fts, AC Sheet Roof house : 272-27 Sq.Fts & AC Sheet Roof Toilet : 28-83 Sq.Fts మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ శానిటరీ సహితముగా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : డి. నాగేశ్వరావు గారి గృహము, **దక్షిణము** : డి.రమేష్ గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రామడుగు రాంబాబు**, S/o: **రామడుగు వెంకటేశ్వరరావు**, **వయస్సు** : 42సం॥లు, **వృత్తి:** వ్యాపారం, **నివాసం:** ఇ.నెం.9-259/1 విరాట్ నగర్, అయ్యగారిపేట గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ ఇలాకా కిష్టాపురం గ్రామపంచాయితీ కిష్టాపురం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కిష్టాపురం గ్రామంలో ఉన్న భాళీ నివేశన స్థల సర్వే నెం.343/ఆ/1/1/1 మింజుమలే **డాక్యుమెంట్ నెం. 98/2024,** 242 చ॥గ॥ స్థలమునకు హద్దులు : **తూర్పు** : అమ్మిన వారి మిగులు స్థలము – ఆస్తి కొలత 39.6 అ॥, **దక్షిణము:** ఈ రోజున నాచే గిప్టు పొందిన షేక్ ఫాతిమా గారి స్థలము – ఆస్తి కొలత 50అ॥, **పడమర** : 18 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 39.6 అ॥, **ఉత్తరం:** 12 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 50 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భీమిరెడ్డి కృష్ణా రెడ్డి** S/o: **భీమిరెడ్డి సేనా రెడ్డి, వయస్సు** : 59సం॥లు, **వృత్తి:** వ్యాపారం, **నివాసం:** ఇ.నెం6-96, కొమ్మేపల్లి గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లిసబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా కిష్టాపురం గ్రామపంచాయితీ కిష్టాపురం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కిష్టాపురం గ్రామంలో ఉన్న భాళీ నివేశన స్థల సర్వే నెం.343/ఆ/1 మింజుమలే **డాక్యుమెంట్ నెం. 102/2024,** 242 చ॥గ॥ స్థలమునకు హద్దులు : **తూర్పు** : అమ్మిన వారి మిగులు స్థలము – ఆస్తి కొలత 39.6 అ॥, **దక్షిణము:** అమ్మినవారి మిగులు స్థలము, ఆస్తి కొలత 50అ॥, **పడమర** : 18 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 39.6 అ॥, **ఉత్తరం** : ఈ రోజు నాచే గిప్టు పొందిన షేక్ ఫాతిమా గారి స్థలము, ఆస్తి కొలత 50 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

WALK-IN INTERVIEW

HETERO

A leading USFDA approved Pharmaceutical Company, One of India's leading generic pharmaceutical companies and the world's largest producer of anti-retroviral drugs is looking for following position for their manufacturing units & upcoming Hospitals located at Hi-tech City, Hyderabad.

Walk-In Interview Schedule

Venue	Qualifications	Location	Date & Time
SAI SPURTHI INSTITUTE OF TECHNOLOGY.	B.Sc. Life Sciences, M.Sc. Organic Chemistry, M.Sc. Analytical Chemistry - Production for QA and QC	Hetero Manufacturing Units	27.04.2024 (Saturday) 10.00 AM to 4.00 PM
B. Gangaram (V), Sathupalli (M)	B.A / B.Com. / B.Sc. Other than life sciences.	Sindhu Hospitals.	

Candidates who are unable to attend interview can send their profiles to **Durgaprasad.d@hetero.com**

Age limit is 18 to 26 years

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మోసాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఇందుకోసం బీసీ కులాలన్నీ ఏకం కావాలి
- యాదవుల ఆత్మీయ సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు
- యాదవులు మద్దతుగా నిలవాలి: వద్దిరాజు, తాతా మధు

యాదవుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు, వాకర్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న నామా

ఖమ్మం, ఏప్రిల్ 25: యాదవులు మాటిస్తే వెనక్కిపోరని ఖమ్మం ఎంపీ, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి స్పష్టం చేశారు. బీసీ కులాలన్నీ ఏకమై మోసాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ అందించి మీ వద్దకు పంపారని అన్నారు. ఈ క్రమంలో బీసీలంతా సమైక్యంగా ఉండి, అందరూ కలిసిమెలిసి పనిచేసి తనను గెలిపించి మళ్లీ పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఖమ్మంలో గురువారం జరిగిన యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులతో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తుచేశారు. తన కన్నబిడ్డల కంటే మిన్నగా దివంగత చిత్తారు శ్రీహరియాదవ్ ఆకాంక్ష మేరకు ఆయన కుమార్తెను లక్షల డోనేషన్ కట్టి ఎంబీబీఎస్ చదివించానని జ్ఞప్తికి తెచ్చారు. గత ఎన్నికల్లో కూడా యాదవులు తనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. అలాగే ఈ ఎన్నికల్లో కూడా తనకు మద్దతుగా నిలిచి మంచి మెజార్టీ అందించాలని కోరారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడు తూ.. బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణాన్ని కుట్రతో పదవి నుంచి దించిన కాంగ్రెస్‌కు యాదవులు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కలిసి కడుపు మంటతో ఈ పని చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల పనిచేసే నామాకు యాదవుల తమ ఆశీస్సులు అందించాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. గడీ దొరలకు, రైతు బిడ్డ నామాకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీసీలంతా ఏకమై నామాకు మద్దతుగా నిలవాలని కోరారు. ఓటేసినందుకు బీసీలపై కాంగ్రెస్ కక్షగట్టిందని ఆరోపించారు. అనేక కుట్రలు చేసి బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణాన్ని పదవి నుంచి తొలగించారని విమర్శించారు. కేసీఆర్ 10 ఏళ్ల అద్భుత పాలనలో 86 బీసీ కులాలకు హైదరాబాద్ లో విలువైన స్థలాలు ఇచ్చారని గుర్తుచేశారు. యాదవ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రియాదవ్, చిలకల వెంకటనర్సయ్య, మేకల సుగుణారావు, కూరాకుల వలరాజు, మీగడ శ్రీనివాసరావు, తుమ్మ రాంబాబు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, చింతలచెర్వు లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, అమరబోయిన లింగయ్య, మొర్రిమేకల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా: నామా

ఖమ్మం, ఏప్రిల్ 25: గతంలో తన నిధుల నుంచి రూ.లక్షలు వెచ్చించి గ్రౌండ్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టానని ఖమ్మం ఎంపీ, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో గురువారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన.. అక్కడి వాకర్స్‌ను కలిసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉంటానని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎన్నో సమస్యలపై పార్లమెంట్ సాక్షిగా పోరాడానని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో తన గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మరసారి ఆదరించి పార్లమెంట్‌కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికే జిల్లాలో రూ.8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని వివరించారు. అనంతరం వాకర్స్ స్పందిస్తూ.. ఇంతకుమును కూడా మీ కృషి వల్లనే ఈ గ్రౌండ్‌లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచి నీటి పైపులైన్, పంపు ఏర్పాటయ్యాయని, షటిల్‌కోర్టులో వసతులు సమకూరాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గ్రౌండ్‌ను అభివృద్ధి చేసిన నామాకు వాకర్స్ క్లబ్ తరపున క్లబ్ అధ్యక్షుడు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నామా మంజూరు చేసిన నిధులతోనే అనేక పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో వాకర్లందరమూ కారు గుర్తుకు ఓటు వేసి నామా అధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. వాకర్స్ క్లబ్ ప్రముఖులు వెంకట్, పార్థసారథి, మన్యం వెంకటరమణ, భాస్కర్‌రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఓసీలో జాగ్రత్తలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శిరీష

సత్తుపల్లి, ఏప్రిల్ 25: మండల పరిధిలోని కిష్టారం ఓసీలో గురువారం వేసవిలో కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ శిరీష అవగాహన కల్పించారు. సురేష్, అవినాష్, భరణి, జ్ఞానసాగర్, విజయ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కార్యదర్శికి పరామర్శ

వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ముదిగొండ, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లను జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పరామర్శించారు. వెంకటేశ్వర్లు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఆయన మండల పరిధిలోని న్యూలక్ష్మీపురంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వాచేపల్లి లక్ష్మారెడ్డి, పసుపులేటి దుర్గ, నానబాల మాధవి, పసుపులేటి వెంకట్, తోట ధర్మారావు, పచ్చ సీతరామయ్య, సిల్వరాజు, మాలోజి గోవింద్, పంది శ్రీను, పాపారావు, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.

గురువమ్మ-గోపయ్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కారేపల్లి, ఏప్రిల్ 25: మండల పరిధిలోని పేరుపల్లి గురువమ్మ జాతరలో భాగంగా గురువారం గురువమ్మ-గోపయ్యల కల్యాణం కనుల పండువగా జరిగింది. భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.

నియమావళిని కచ్చితంగా అమలుచేయాలి

ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులుంటే వెంటనే ఫోన్ చేయాలి

ఖమ్మం లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్

సిబ్బందితో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ గేండ్రాజ్ కోట్లే

మామిళ్లగూడెం, ఏప్రిల్ 25: ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు చేయాలని ఖమ్మం లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ సంజయ్ గేండ్రాజ్ కోట్లే అధికారులకు సూచించారు. లోక్‌సభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఖమ్మం ఐడీవోసీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ సెంటర్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ టీములను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, జిల్లా అధికారులు శ్రీనివాస్, వినోద్, చందన్‌కుమార్, శ్రీలత, ఎంఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులుంటే కాల్ చేయాలి..

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉంటే 9346293006 నంబర్‌కు డయల్ చేసి తనకు కాల్ చేసి తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ సంజయ్ గేండ్రాజ్ కోట్లే సూచించారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉంటే స్వయంగా కూడా స్వీకరిస్తామన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఖమ్మంలోని ఆఫీసర్స్ గెస్ట్‌హౌస్‌లో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఫిర్యాదులపై స్పందించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజలకు భరోసా కోసమే ఫ్లాగ్ మార్చ్: ఏసీపీ

నగరంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 25: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. సీపీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం కాలనీ పరిసర ప్రాంతాల్లో సెంట్రల్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు వివరించారు. సీఐలు భానుప్రకాశ్, ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురి మృతి

గోవిందాపురం ఎల్ గ్రామంలో విషాదఛాయలు

మృతదేహాల వద్ద రోధిస్తున్న బంధువులు

బోనకల్లు, ఏప్రిల్ 25: ఒకే కుటుంబంలో ఆరుగురు మృతిచెందిన ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని మృత్యువు బలి తీసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలోని గుణదల వెళ్లేందుకు కారులో వెళ్తుండగా కోదాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబంలో నల్లమల చంద్రరావు (47), మానిక్యం (40), వీరి కుమారుడు కృష్ణం రాజు(30), కోడలు స్వర్ణకుమారి(25), అల్లుడు జిల్లా శ్రీకాంత్ (25), మనుమరాలు జిల్లా లాస్య (3) ఆరుగురు మృతిచెందగా కూతురు, మనువరాలు, ఇద్దరు మనువళ్లు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మొక్కులు తీర్చుకునేందుకు ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదంలో మృత్యువు కభలించడంతో గ్రామస్తులు బోరున విలపించారు. ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయారు. వారి మృతదేహాలను గోవిందాపురం-ఎల్ గ్రామానికి తీసుకువచ్చి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ఉపాధి కూలీలకు రూ.300 వచ్చేలా చూడాలి

ఉపాధి పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సన్యాసయ్య

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25: ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం రోజుకి రూ.300 కూలీ వచ్చేలా పనులు చేయించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య అన్నారు. మండలంలోని పిండిప్రోలు, దమ్మాయిగూడెంలో ఉపాధి పనులను గురువారం ఆయన తనిఖీ చేశారు. పల్లెప్రకృతి వనాలు, నర్సరీలను పరిశీలించారు. గ్రామాల్లో పనులు అడిగిన ప్రతిఒక్కరికి పని కల్పించాలని తెలిపారు. వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా పనుల నిర్వహణ క్షేత్రం వద్ద కూలీలకు అన్